**వీలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 84 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2024 | వెల : రూ 10/-




# నాలుగోసారి విజయం మాదే

- 2029 ఎన్నికల్లోనూ గెలిచి చూపిస్తాం
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య

ముంబయి

2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. 'ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ -మిగతా 2 లో



# తెలంగాణలో ఇక బీజేపీదే అధికారం

- బీఆర్ఎస్ పని అయిపోయినట్లే
- తక్కువ కాలంలో అప్రదిష్ట మూటకట్టుకున్న కాంగ్రెస్
- బీజెపి సభ్యత్వ నమోదులో బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో 2028లో జరిగే ఎన్నికల్లో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ జోస్యం పలికారు. అతి తక్కువ సమయంలో ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ వచ్చే పరిస్థితి లేదని, అంతారాసిపెట్టుకోండి 2028లో రానున్నది రామరాజ్యమేనని అన్నారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడినట్లు అయిందని చెబుతూ కెసిఆర్ వద్ద శిక్షణ పొందిన -మిగతా 2 లో



# టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి

- యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు
- హైదరాబాద్ బయట మరో జూపార్క్
- ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- స్పీడ్' ప్రాజెక్టులపై సమిక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్,

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సచివాలయంలో నిర్వహించిన -మిగతా 2 లో



# నిండుకుండలా సాగర్ జలాశయం

-26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



నాగార్జునసాగర్, నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద కొనసాగుతున్నది. దీంతో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువయ్యింది. ఎగువ నుంచి 3,12,093 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీంతో -మిగతా 2 లో



# కొనసాగుతున్న హైడ్రా దూకుడు

- ఫిర్యాదుల ఆధారంగా వివరాల సేకరణ
- ఆక్రమణలు గుర్తించి నోటీసులు
- అవసరమైతే వెంటనే కూల్చివేతలు

హైదరాబాద్,

హైడ్రా దూకుడు కొనసాగుతోంది. ఆక్రమణలు గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. ఎక్కడిక్కడ అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఫిర్యాదులపైనా విచారణ చేస్తున్నారు. పూర్తిస్థాయి సమాచారంతో రంగంలోకి దిగుతున్నారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ముందుకు సాగుతున్నారు. రామ్‌నగర్‌లో కాల్వ ఆక్రమణలను కూల్చేశారు. జాన్వాడపై పూర్తిస్తాయి నివేదిక కోసం ఎదురు చూస్తున్నారు. హిమాయత్ సాగర్‌లో ఆక్రమణలపైనా నివేదిక తెప్పించుకున్నారు. దుర్గం చెరువులో ఆక్రమణలపై కొరడా ఝళిపించారు. ఇందులో ఉన్నవారికి నోటీసులు ఇచ్చారు. ఇలా ఎక్కడి -మిగతా 2 లో



# పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

- పాలమూరులో రోడ్డున పడ్డ 75 కుటుంబాలు
- వెంటనే ఆపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కేటీర్ సూచన

హైదరాబాద్,

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ -మిగతా 2 లో

# ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు

- 9 నెలలుగా అభివృద్ధి నిరోధక ఎజెండా
- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిలిపివేత
- ట్విట్టర్ వేదికగా హరీస్ రావు విమర్శలు



హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్లడం గర్హనీయమని విమర్శించారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక అజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి కొత్త -మిగతా 2 లో



# తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

## పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

విశాఖపట్టణం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో దక్షిణ ఒడిశాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని.. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. శుక్ర, శని, ఆదివారాల్లో ఉత్తర కోస్తాలోని కొన్ని -మిగతా 2 లో

# టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి



(మొదటి తరువాయి)

సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని చెప్పారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తితిదే బోర్డు మాదిరే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు ఇవ్వాలని సూచించారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆపవద్దని స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇక బీజేపీదే అధికారం

(మొదటి తరువాయి)

కార్యకర్తలే కాంగ్రెస్ నాయకులని ఘాటుగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉన్న ఓ కన్వెన్షన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదుపై మోర్చాలు, సెల్స్ సంయుక్త కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేసి పొరపాటు చేశామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లో విలీనం ఖాయమని, త్వరలోనే అమెరికాలో అప్పగింతలు కాబోతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే 38 మంది ఎమ్మెల్యేలున్నా బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయకుండా పరోక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిందని పేర్కొన్నారు. బిజెపి కవితకు బెయిల్ ఇప్పించిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని, సుప్రీంకోర్టుకు, తమ పార్టీకి ఏం సంబంధమని బండి ప్రశ్నించారు. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ వ్యాఖ్యలు ఉన్నందునే కోర్టు హెచ్చరించిందని గుర్తు చేశారు. బిజెపి కుటుంబ, అవినీతి పాలనకు తాము వ్యతిరేకమని ఎట్టి పరిస్థితిలోనూ బీఆర్ఎస్‌తో కలువబోదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ గడీలను బద్దలు కొట్టిన చరిత్ర తమ పార్టీదేనని బండి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై 109 కేసులు పెట్టిందని,రెండుసార్లు జైలుకు పంపిందని గుర్తు చేసిన ఆయన కేసీఆర్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎన్నో అవమానాలను తట్టుకొని, దేశం కోసం, ధర్మం కోసం నిలిచిన పార్టీ బీజేపీ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాట ముచ్చట అయిపోయిందని, త్వరలో కలసిపోతాయనిబండి సంజయ్ ఆయా పార్టీలకు బదులిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్ని రోజులు ఇలా తప్పించుకుంటావని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిజెపి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఘాటుగా విమర్శించారు. హైడ్రా పేరుతో హడావుడి చేస్తూ హైడ్రామా చేస్తోందని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. హైడ్రా పేరుతో పేదల జోలికి వస్తానంటే అది మీ తరం కాదని, పేదల జోలికి వస్తే కబడ్దార్ అని హెచ్చరించారు. నిజంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే పనే చేయాలంటే ముందుగా బాధితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్లు నిర్మించి ఇచ్చి అప్పుడు కూల్చి వేయాలన్నారు. అంతే తప్ప ఆరు గ్యారెంటీల హామీలపై చర్చ జరగకుండా ఎన్ని రోజులు తప్పించుకుంటారో చూస్తామని హెచ్చరించారు. ఇవాళ మీరు తప్పించుకోవచ్చు కానీ ప్రజాక్షేత్రంలో మీకు శిక్ష తప్పదన్నారు.మీరు రెడ్ బుక్ రాస్తున్నానని గతంలో చెప్పావు, బీజేపీ తరపున మేము కూడా నీ చిట్టా అంతా రాసుకుంటున్నామని సందర్భం వచ్చినప్పుడు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సీఎం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు కామెంట్స్ చూస్తే ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఎంత బాధ్యతా రహిత్యంగా, సంస్కారహీనంగా మాట్లాడుతున్నారో అర్ధమవుతున్నదని అన్నారు. ఈ ఏడాది, వచ్చే ఏడాది అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగబోతున్నాయని పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అనుభవం కలిగిన పెద్ద లీడర్లు సైతం లోకల్ బాడీ ఎన్నికల పోటీలో ఉండబోతున్నారని రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ విషయాన్ని జేపీ నడ్డా, అమిత్ షా సైతం ఇదివరకే చెప్పారని అందువల్ల పార్టీ సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను అన్ని మోర్చాలు గుర్తించాలని సూచించారు.

# ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు

(మొదటి తరువాయి)

పనులను చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవని ఇప్పటికే తేలిపోగా, మంజూరైన పనులను పూర్తి చేసే కనీస నైతిక బాధ్యత కూడా లేదని పనుల రద్దుతో స్పష్టమైంది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద 33 జిల్లాల్లో మంజూరైన సుమారు రూ.10 వేల కోట్ల విలువ చేసే 34,511 పనులను రద్దు చేయడమే దీనికి నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ వివరాలను బయటపెట్టిందంటూ ఎక్స్ వేదికగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మంజూరైన అనేక పనులను నిలిపివేయడంతో పాటు, ఇప్పటికే ప్రారంభమైన అనేక పనులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగించొద్దని మధ్యంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాదాపు పూర్తి కావొస్తున్న ప్రాజెక్టులకు సైతం బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. దీంతో రాష్ట్రంలోని దాదాపు ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల తదితర శాఖలపరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రక్రియకు ఆటంకం కలిగింది. దీంతో ఎంతో మంది ఉపాధి కూడా కోల్పోతున్నారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి నిరోధకులుగా ముఖ్యమంత్రి వ్యవరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గాలకు కేటాయించిన ఎస్డీఎఫ్ నిధులను ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. అయితే ఈ నిధుల నుండే మార్చి నెలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మంజూరు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు ఇచ్చి తన కురచ బుద్ధిని, పక్షపాత ధోరణిని చూపింది. కాంగ్రెస్ పార్టీ గెలవని నియోజకవర్గాలపై కక్షతో ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించకపోవడం దుర్మార్గం అని అన్నారు. నిధులు కేటాయించకపోగా పురోగతిలో ఉన్న పపనులకు సైతం నిధులు నిలిపివేయడం మరో దుర్మార్గం. ఇప్పటివరకు రద్దు చేసిన ఎస్డీఎఫ్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో ఒక సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదు. జిల్లా కలెక్టర్లు, అధికారులు సైతం రద్దు చేసిన పనులకు సంబంధించి ఎలాంటి సమీక్షా జరపలేదు. కనీసం పురోగతిలో ఉన్న పనుల నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడంలో విఫలమయ్యారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ. ఈ ప్రక్రియలో ప్రజల అవసరాలు మారవు. మారేది కేవలం ప్రభుత్వాలు మాత్రమే. గత ప్రభుత్వ ఆనవాలు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తన అనాలోచిత చర్యలతో తన ఆనవాలునే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థ పూరిత రాజకీయాలు చేయడం పక్కనపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలి. గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అవి ప్రజల అవసరాల కోసమే కాబట్టి ఆ పనులను పూర్తి చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

# పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

(మొదటి తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించ కుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్?గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి' అని కేటీఆర్ సూచించారు.

# నాలుగోసారీ విజయం మాదే

(మొదటి తరువాయి)

అతిథులు ఇక్కడి సంస్కృతిక వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్యర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించిందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.

# నిండుకుండలా సాగర్ జలాశయం

(మొదటి తరువాయి)

అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు మొత్తం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 309 టీఎంసీలు ఉన్నాయి. గరిష్ట నీటిమట్టం 590 అడుగులకుగాను 589.20 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. ప్రాజెక్టులోని 26 గేట్లలో ఎనిమిది గేట్లను పది అడుగుల మేర, మరో 18 గేట్లను 5 అడుగుల మేర ఎత్తివేశారు. దీంతో స్పిల్‌వే ద్వారా 2,63,168 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా, ఎడమ కాలవుకు 8280 క్యూసెక్కులు, కుడి కాలవుకు 9500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా 28,785 క్యూసెక్కుల నీరు వెళ్తున్నది.

# కొనసాగుతున్న హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

నుంచి ఫిర్యాదులు వచ్చినా స్వీకరిస్తున్నారు. ప్రజలు కూడా ఆక్రమణలపై తమవద్ద ఉన్న సమాచారం చేరవేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని 13 చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లలో నిర్మాణాలపై చర్యలు తీసుకుని, వాటిని తొలగించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు ఈ నెల మూడో తేదీ నుంచి నిర్మాణదారులు, సంస్థల ప్రతినిధులకు తాఖీదులు జారీ చేస్తున్నారు. వారం రోజుల నుంచి నెల రోజుల్లోపు నిర్మాణాలను ఖాళీ చేయని పక్షంలో తామే కూల్చేస్తామని వాటిలో పేర్కొంటున్నారు. శేరిలింగంపల్లి మండలంలోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అధికంగా నిర్మాణాలున్నట్టు అధికారులు గుర్తించారు. వీటిలో కొన్ని నిర్మాణాలు పలువురు సివిల్ సర్వీస్ అధికారుల పేరుపై ఉన్నాయి. ఐఆర్ఎస్ అధికారి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంతో పాటు మరికొందరు సినీ ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో నివాసం ఉంది. వీటితో పాటు మాదాపూర్ పరిధిలోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ, కావూరి హిల్స్, నెక్టార్ గా÷-డ్గ÷న్ కాలనీ, డాక్టర్స్ కాలనీలో పలు నిర్మాణాలకు తాఖీదులు జారీ చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్లలో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు సంయుక్త సర్వేలు చేశారు. మాదాపూర్‌లోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో చాలామంది బహుళ అంతస్తులు నిర్మించారని గుర్తించారు. కొందరు జీప్లస్3, మరికొందరు డూప్లెక్స్ ఇళ్లు నిర్మించారు. ఇంకొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా వదిలేశారు. దుర్గం చెరువుతో పాటు గంగారం చెరువు, పెద్ద చెరువు, నల్లగండ్ల చెరువు, ఉప్పల్‌లో నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లోనూ ఈ తరహా నిర్మాణాలే ఉన్నట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఒక చెరువులో ఆక్రమణలు లేవని ప్రాథమికంగా గుర్తించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దుర్గం చెరువు సహా ఐదు చెరువులు ఉన్నాయి. వీటి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో 340 కట్టడాలు ఉన్నాయని సర్వేల్లో నిర్ధారించాం. వాటి వివరాలను హైకోర్టుకు రెండు నెలల క్రితం సమర్పించాం. ఆయా నిర్మాణాలను తొలగించేందుకు నిర్మాణదారులకు తాఖీదుల్లో గడువు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్లకు హైకోర్టు అదనపు అడ్వొకేట్ జనరల్ ఈ నెల 2న లేఖ రాశారు. ఈ లేఖలో పేర్కొన్న అంశాల ఆధారంగా ఆగస్టు 3న 240 మంది నిర్మాణ దారులు, సంస్థల ప్రతినిధులకు తాఖీదులు ఇచ్చాం. మరో 72 కట్టడాలను గుర్తించి.. వాళ్లకూ వివరణ ఇవ్వాలని కోరారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి నివాసం ఉందని నోటీసు జారీ అయింది. దుర్గం చెరువు సమీపంలోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తాను కోనుగోలు చేసిన ఇల్లు బఫర్ జోన్‌లో ఉంటే కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అన్నారు. కూల్చివేసే ముందు కొంత సమయమిస్తే సామగ్రి తీసుకొని బయటకు వెళ్తాను. భారాస నాయకులు నా ఇంటి గురించి రాజకీయం చేస్తున్నారు. నేను ఇక్కడ ఉన్నాను కాబట్టే.. కాలనీవాసులందర్నీ సమస్యలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

పాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.అటు, దక్షిణ కోస్తాలోనూ భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఆదివారం వరకూ సముద్రం అలజడిగా ఉంటుందని గరిష్టంగా గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో ఒకటి లేదా రెండు అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వర్షాల సమయంలో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో అటు తెలంగాణలోనూ రాబోయే 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ (ఊ÷ూటఙసజీశిజీట) వాతావరణ కేంద్రం తెలిపింది. సెప్టెంబర్ 3 వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు గంటకు 40 - 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు.

# హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు కీలక తీర్పు



## ఇకపై రెవెన్యూ నోటీసులే షోకాజ్ నోటీసులు

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

నగరంలో అక్రమ నిర్మాణాల తొలగింపు నిమిత్తం రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటీసులనే షోకాజ్ నోటీసులుగా పరిగణించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్లు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తర్వాతే చట్ట ప్రకారం ముందుకెళ్లాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. చెరువుల పరిరక్షణకు అక్రమ నిర్మాణాలపై జారీ చేస్తున్న రెవెన్యూ నోటీసులపై హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో నిర్మాణాల తొలగింపు నిమిత్తం ఇచ్చిన నోటీసులనే షోకాజ్ నోటీసులుగా పరిగణించాలని పిటిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నోటీసులపై పిటిషనర్లు అన్ని పత్రాలతో సహా ఆధారాలను అధికారులకు సమర్పించాలని వెల్లడించింది. పిటిషనర్లు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తరువాత చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేసింది. పలు పిటిషన్లు దాఖలు : శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంలో 58.08 ఎకరాల్లో 280 ప్లాట్లతో వేసిన లేఔట్‌లో 1998లో ప్లాటు కొనుగోలు చేసి నిర్మించుకున్న ఇళ్లను తొలగించాలంటూ వాల్టా చట్టంలోని సెక్షన్ 23 కింద డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం : పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ గుట్టలబేగంలో చేసిన లేఔట్‌లో 1998లో ప్లాట్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. అన్ని అనుమతులతో ఇళ్లను నిర్మించుకున్నామని, ఇప్పుడు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా వివరణ తీసుకోకుండా ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలున్నాయని. వాటిని తొలగించాలని నోటీసులు జారీ చేశారన్నారు. కావూరిహిల్స్‌లోని పలు అపార్ట్మెంట్ నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని వాటిని తొలగించాలంటూ ఈనెల 3న నోటీసులు జారీ చేశారన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పిటిషనర్లు తెలిపారు. హైకోర్టు విచారణ : ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను తొలగించాలంటూ డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్లు ఇచ్చిన నోటీసులను షోకాజ్ నోటీసులుగా పరిగణిస్తామని, నిర్దిష్ట గడువులోగా పిటీషనర్లు వివరణ ఇవ్వాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం పిటిషనర్లు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లలో నిర్మాణాలు, అభ్యర్థనలు వేర్వేరు అయినప్పటికీ, ఎఫ్‌టీఎల్ ప్రాంతంలోని నిర్మాణాలను తొలగించాలన్నదే నోటీసులో ప్రధానంగా ఉందని పేర్కొంది. అంతేగాకుండా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, తమ వాదన వినకుండా కూల్చివేత నోటీసులు ఇవ్వడంపైనే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, అందువల్ల ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్లు జారీ చేసిన నోటీసులను షోకాజ్ నోటీసులుగా పరిగణించి అధికారులకు అన్ని ఆధారాలను సమర్పించి వివరణ ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్లు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తరువాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అదికారులను ఆదేశిస్తూ, పిటిషన్లపై విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది హైడ్రా పేరుతో అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేస్తే క్షమించం : సీఎం సీరియస్? వార్నింగ్? - CM serious Hydra illegal collection 'హైడ్రా' నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి - ఏమన్నారంటే? - CM brother reacts on Hydra notices

## హైడ్రా ఎంట్రీతో హెచ్ఎండీఏ అలర్ట్
## చెరువుల కబ్జాలపై ఫోకస్

-లేక్ ప్రొటెక్షన్ కమిటీలను యాక్టివ్ చేస్తున్న సంస్థ
-చెరువులను కమిటీలు నోటిఫై చేసిన కమిటీలు
-230 చెరువులు కబ్జా అయినట్టు గుర్తింపు
-రాబోయే రోజుల్లో మరిన్ని చెరువుల సర్వేకు రెడీ

మహానగరంలో హైడ్రా ఎంట్రీ ఇచ్చి చెరువులపై అక్రమ నిర్మాణాలను కూలుస్తుండడంతో ఏడు జిల్లాల పరిధిలో విస్తరించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) అలర్టయ్యింది. తమ పరిధిలో చెరువుల పరిస్థితిపై సర్వే నిర్వహిస్తోంది. ఆయా జిల్లాల పరిధిలో రికార్డుల్లో ఉన్న చెరువులు ఎన్ని ? ఉన్నవి ఎన్ని అన్నదానిపై ఆరా తీస్తోంది. దీని కోసం హెచ్ఎండీఏ కమిషనర్ చైర్మన్ గా ఉన్న లేక్ ప్రొటెక్షన్కమిటీని యాక్టివ్ చేస్తోంది. ఇందులో కీలకమైన 18 శాఖల అధికారులు మెంబర్లుగా ఉన్నారు. ఈ లేక్ ప్రొటెక్షన్ కమిటీతో ఏడు జిల్లాల పరిధిలోని చెరువులను గుర్తించాలని, వాటి పరిరక్షణ చేపట్టాలని, కబ్జాలను కూల్చేందుకు సాయం తీసుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగా ప్రస్తుతం ఏడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న హెచ్ఎండీఏ ఆధీనంలో ఉండే చెరువులను సర్వే చేయిస్తోంది. రానున్న రోజుల్లో హైడ్రా మాదిరిగానే లేక్ ప్రొటెక్షన్కమిటీని స్ట్రెంతెన్చేసి వారికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని ప్రభుత్వాన్ని కోరతామని అధికారులు తెలిపారు.

-కనిపించని సుమారు వెయ్యి చెరువులు

హెచ్ఎండీఏ పరిధిలోని ఏడు జిల్లాల్లో కలిపి మొత్తం 3,532 చెరువులు ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. అయితే, ఇప్పటివరకు 2,540 చెరువులను మాత్రమే గుర్తించినట్టు లేక్ ప్రొటెక్షన్ సెల్ ఆఫీసర్ ఒకరు చెప్పారు. మిగిలిన వాటిని గుర్తించేందుకు ఇప్పటికే సర్వే ప్రారంభించామంటున్నారు. ఇప్పటి వరకు దాదాపు 230 చెరువుల్లో కబ్జాలున్నట్టు తేల్చామన్నారు. తమ సర్వేలో కబ్జాలకు గురైన చెరువులను గుర్తించడమే కాకుండా ఆయా చెరువుల ఎఫ్ఎఎల్, బఫర్ జోన్ల గుర్తించి మార్కింగ్ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పాత రికార్డులను ప్రస్తుతం ఉన్న రికార్డులతో పరిశీలిస్తున్నామన్నారు. గతంలో ఉన్న రికార్డులు, మ్యాపులు ప్రకారమే ఆయా చెరువుల ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లను గుర్తించి మార్కింగ్ చేస్తున్నట్టు చెప్పారు. చెరువులు కబ్జాలకు గురైనట్టు తేలితే స్థానిక సంస్థలకు సమాచారం ఇస్తున్నామన్నారు. దీని ఆధారంగానే వారు నోటీసులు ఇవ్వడమో లేక కూల్చడమో చేస్తారంటున్నారు. చెరువుల వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ఇండియన్ రిమోట్ సెన్సింగ్ (ఐఆర్ఎస్) ఏజెన్సీ నుంచి కూడా వివరాలు సేకరిస్తోందన్నారు. ఈ ఏజెన్సీ ఇచ్చిన నివేదిక ప్రకారం జీహెచ్ఎంసీ పరిధిలోనే 60 చెరువులు ఆక్రమణలకు గురైనట్టు తేలిందంటున్నారు. అలాగే అనేక చెరువుల రూపురేఖలు మారిపోయినట్టు కూడా గుర్తించామన్నారు. రాబోయే రోజుల్లో హెచ్ఎండీఏ పరిధిలోని మరిన్ని చెరువులపై సర్వే చేస్తామని కూడా అధికారులు తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి తెలియజేయునది ఏమనగా తెలంగాణ హైకోర్టు ఇకపై రెవెన్యూ నోటీసులు హైడ్రా కూల్చివేతపై హైకోర్టు కీలక తీర్పు నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల గురించి హైకోర్టు ఇకపై రెవిన్యూ నోటిసులు సోకేస్ నోటీసులు హైడ్రా కూల్చివేతలకు హైకోర్టు కీలక తీర్పు ఇవ్వడం జరిగింది**

# పేద ప్రజల ఆరోగ్యరక్షణ లక్ష్యంగా కృషిచేసిన పేదల పెన్నిధి నిరంజన్ రెడ్డి

-అత్యవసర పరిస్థితుల కోసం ఏడు అంబులెన్సలను సమకూర్చిన నిరంజన్ రెడ్డి
-ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి దాతల ఫోటోలు పేర్లు తొలగించిన అధికారులు
-తొలగించిన ఫోటోలు పెట్టాలని బి.ఆర్.ఎస్ డిమాండ్




**వనపర్తి ఆగస్టు 30 ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఆరోగ్యం కోసం వ్యయప్రయాసలు పడుతున్న పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ ఆసుపత్రులను తలపించే విధంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని,మెడికల్ కళాశాల మొత్తం కలపి అన్ని సౌకర్యాలతో 300బేడ్స్ కు అప్ గ్రేడ్ చేసి ప్రస్తుతం 450 బెడ్స్ కు పెంచిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు.పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సాంకేతిక ప్రమాణాలతో స్కానింగ్ సెంటర్స్,డయాలిసిస్ సెంటర్,సంతృప్తికరంగా సిబ్బందిని నిరంజన్ రెడ్డి మంత్రిగా సాధించారు.ఆయన కృషివల్ల రోగులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా వైద్యం అందించడంతో ఎంతో మంది పేద ప్రజలు స్వాంతన పొందారు. ఆసుపత్రి సూపరంటెండెంట్ మరియు డాక్టర్స్,టెక్నికల్ సిబ్బంది,ఇతర సిబ్బంది గత ప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు వైద్య సేవలు మాజీ మంత్రి సహకారంతో అందించారు.ముఖ్యంగా కొవిడ్ సమయములో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు రక్షించడం జరిగింది దానితో పాటు జిల్లా కె.సి.ఆర్ కిట్లు అందిస్తూ గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవాలు చేశారు.ఇదిలా ఉండగా...పేద ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం నిరంజన్ రెడ్డి తన తల్లి పేరిట సొంత ఖర్చులతో మరియు దాతలను ఒప్పించి మొత్తం 7 అబులెన్స్ లను అత్యవస పరిస్థితుల కోసం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ 7లో రెండు వాహనాలు జిల్లా ఆసుపత్రి పరిధిలో మరియు రెండు వాహనాలు అండ్ పరిధిలో ఇతరత్రా మండలా లలో అవసరాన్ని బట్టి పనిచేస్తున్నాయి.గత సంప్రదాయాల ప్రకారం రాజకీయాలకు అతీతంగా దాతల పేర్లు ఫోటోలు పెట్టే సంప్రదాయాన్ని అధికారులు మరచి ఎన్నికల కోడ్ పేరిట దాతల ఫోటోలు,పేర్లు తొలగించిన అధికారులు ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా పెట్టకపోవాడాని నందిమల్ల.అశోక్ తీవ్రంగా ఖండించారు.కాబట్టి వెంటనే జిల్లా వైద్య అధికారులు స్పందించి దాతల ఫోటోలు పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల మీద వార్తలు రాసినప్పుడు ఆ వార్త పత్రిక చిన్నదా పెద్దదా అనేది సమస్య కాదు

-తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ కాంగ్రెస్ నాయకుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి





**ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్**
జర్నలిస్టు ప్రజా సమస్యల మీద వార్తలు రాసినప్పుడు ఆ పేపరు చిన్నదా లేదా పెద్దదా అన్నది ప్రధానమైన సమస్య కాకపోవచ్చు కానీ మనం ఒక సమస్య మీద వార్త రాసినప్పుడు వెంటనే పరిష్కారం అవుతుందా లేదా అన్నది ప్రధానమైన సమస్య అందుకే గణేష్ తివారి అన్న గారిది ఏ పేపర్ అన్నది ప్రధానమైనది కాదు మన సమస్యకు వెంటనే పరిష్కారం దొరికిందా లేదా అన్నదే ప్రధానమైనది కాబట్టి ప్రతి జర్నలిస్టు కూడా ప్రజా సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందిస్తూ వార్తలు రాయవలసిన అవసరం ఉన్నది ఆ వార్త రాయడం వల్ల సమస్య ఎంతవరకు పరిష్కారం అవుతుందో లేదో చూడవలసిన అవసరం కూడా ఆ జర్నలిస్టుపై ఉన్నది అందుకే గణేష్ తివారి అన్న గారికి ప్రత్యేకంగా మన చేర్యాల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు

## మిరాసిపల్లి లో పర్యటించిన జిల్లా కలెక్టర్

-అక్రమ నిర్మాణంపై విచారణకు ఆదేశం



**వనపర్తి ఆగస్టు 30 (ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం కొత్తకోట మండలం మిరాశిపల్లి గ్రామంలో పర్యటించి అక్రమ నిర్మాణంపై విచారణకు ఆదేశించారు.. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు మిరాశి పల్లి గ్రామంలో కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ నిర్మాణం చేయడం వల్ల గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయనే ఫిర్యాదుతో శుక్రవారం గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి అక్రమ నిర్మాణంను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులలో సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ చేసి, రైతు భరోసా ఇవ్వాలి

-జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**వీపనగండ్ల ఆగస్టు 30 ప్రజా స్వేచ్ఛ**
సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం ఎం కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యకపోవడం దారుణమన్నారు. ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. రేషన్ కార్డు లేదని ఆధార్ కార్డు లింక్ లేదని ఇతర టెక్నికల్ అంశాలతో రైతులను గందరగోళ పరుస్తున్న అన్నారు. 2 లక్షల రూపాయలు ఉన్న రైతులకు పైన ఉన్న డబ్బులు కడితే ఇస్తామంటున్నారు కానీ బ్యాంకుల దగ్గరికి వెళితే కట్టించుకోవడం లేదు. కాబట్టి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా అభిప్రాయాల పేరుతో కాలయాపన చేసి రైతులకు పెట్టుబడి సహాయం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీలు తీసుకొని వ్యవసాయం చేస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతులకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 9,10 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహాసభ జయప్రదం కోసం సెప్టెంబర్ 14వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు. మహాసభ జయప్రదం కోసం మండలంలోని ప్రముఖులు, మేధావులు, వ్యాపారులు, రైతులు, కూలీలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబాషా,మురళి, మండల నాయకులు ఆరు మౌలాలి, సి హెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, వి కృష్ణయ్య,బాలగౌడు, నిరంజన్, నాగరాజు,రాముడు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చెప్పిన హామీలకు మంగళమేనా?

- ప్రతి హామీకి ఒకకొర్రి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



**వనపర్తి ఆగస్టు 30 ప్రజా స్వేచ్ఛ**
శుక్రవారం వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలకు త్వరలోనే మంగళం పాడనుందని అమలు చేస్తున్న ప్రతి పథకంలో ఏదో ఒక కొర్రి పెడుతుందనిఆయన అన్నారు. ఎన్నికలవేళ కాంగ్రెస్ హామీలతో అదరగొట్టి అరకొరగా అమలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని, రేవంతు రెడ్డి మాటలు చూస్తుంటే కెసిఆర్ కు దగ్గర పోలికలు ఉన్నాయని ఆయన అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో స్పష్టత కరువై ప్రతిరోజు రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, బ్యాంకు అధికారులు చెప్పే మాటలకు ప్రభుత్వం చెప్పే మాటలకు రైతులు తికమకవుతున్నరని,200 యూనిట్ కరెంటు బిల్లులు వచ్చిన వినియోగదారులకు జీరో కరెంట్ బిల్లు రావట్లేదని వినియోదారులు పనికట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, రైతు భరోసా కానీ, గృహలక్ష్మీ పథకం కానీ, నిరుద్యోగ భృతి కానీ ఇలా ఒకటేంటి వారు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలుకు నొచుకోలేదని వీటన్నింటి పైన ప్రభుత్వం స్పందించి ప్రజలకు స్పష్టమైన దిశానిర్దేశం చూపాలని,లేదంటే క్షమాపణ చెప్పి సాధ్యమయ్యే పనులు అమలు చేయాలని ఆయన కోరారు.

## 75 ఇండ్లు కూలగొట్టడం ఎంతవరకు కరెక్ట్

**వెల్దండ ఆగస్టు 30 ప్రజా స్వేచ్ఛ**
నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకులు పోలే అశోక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చివేయడం తెలంగాణ ప్రభుత్వం తగదు అని అన్నారు ఎలాంటి సమాచారం లేకుండా 75 ఇండ్లు కూలగొట్టడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు అందులో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వాళ్లే ఉన్నారు ఇది కరెక్ట్ నిర్ణయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారు అని ఈ సందర్భంగా తెలియజేశారు

## ర్యాగింగ్ చేస్తే జైలుకే..

**ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్**
ఏడిపించడం, హేళన చేయడం, ఇతర ఇబ్బందులకు గురిచేయడం లాంటివాటికి ఆరు నెలల జైలుశిక్ష పడుతుంది. శారీరకంగా వేధించినా, బలప్రయోగం చేసినా ఏడాది జైలుశిక్ష పడుతుంది. అడ్డుకున్నా, గాయపర్చినా రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తారు. అపహరణ, అత్యాచారం, తీవ్రంగా గాయపర్చడానికి అయిదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా వేస్తారు.ర్యాగింగ్ వేధింపులతో మృతి చెందినా, ఆత్మహత్యకు కారణమైనా జీవితకాలం జైలుశిక్ష పడే అవకాశం ఉంటుంది.

**-ఇకపై ర్యాగింగ్ చేస్తే జైలుకే ఏడిపించడం హేళన చేయడం ఇతర ఇబ్బందులకు గురి చేయడం అలాంటి వాటికి ఆరు నెలల జైలు శిక్ష పడుతుంది శారీరకంగా వేధించిన బల ప్రయోగం చేసిన జైలు శిక్ష పడుతుందని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి ఒక ప్రకటనలో తెలియజేసినారు కోర్టు ఇచ్చిన తీర్పుకు ఎవరైనా శిక్ష వహించింద దే బాధ్యత వహించాలని కోర్టు తీర్పును అందరు అంగీకరించాలని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది**





## ఆరవ రోజు బీసీల అమర నిరాహార దీక్ష

**ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్**
బీసీల అమరణ దీక్ష"" ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం "సంచార ఆమరణ దీక్ష" గా మార్చింది.
1. మొదటి రోజు హైదర్ గూడ, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్లో కొనసాగగా, 2. రెండవరోజు మల్లంపేట్, యల్ బి నగర్, నాగోల్ పోలీస్ స్టేషన్ లో జరిగింది.
3. మూడవరోజు దుండిగల్ మండలం, గాగిల్లా పురులో బత్తుల సిద్దేశ్వర్ పటేల్ ఇంటిలో బత్తుల సిద్దేశ్వర్ పటేల్ మరియు సంజయ్ కుమార్ నేత ఇద్దరు, వరంగల్ జిల్లా గీసుకొండలో వారి ఇంటి వద్ద చాపర్తి కుమార్ మూడవ రోజు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగింది. 4. నాలుగవ రోజు గాంధీ హాస్పిటల్ కు చేరిన బీసీల ఆమరణ నిరాహార దీక్ష బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కలి సంజయ్ కుమార్ నేత గాంధీ ఆసుపత్రిలో తమ దీక్షను కొనసాగిస్తుండగా చాపర్తి కుమార్ గాడ్గే తన నాల్గవ రోజు దీక్షను వరంగల్ జిల్లా గీసుకొండ లోని తన స్వగృహంలో కొనసాగించారు.
5. ఐదో రోజు దీక్ష గాంధీ ఆసుపత్రిలో బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కలి సంజయ్ కుమార్ నేత, వరంగల్ జిల్లా గీసుకొండ లోని తన స్వగృహంలో చాపర్తి కుమార్ గాడ్గే ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించారు. గాంధీ ఆస్పత్రిలోని బత్తుల సిద్దేశ్వర్ పటేల్, జక్కని సంజయ్ కుమార్ నేతలను MLC మాజీ స్పీకర్ మధుసూదన చారి, వి.హనుమంతరావు, బూర నర్సయ్య గౌడ్, రాజారామ్ యాదవ్, చామకూర రాజు, కె వి గౌడ్, బొంగు ప్రసాద్, అవ్వారు వేణు తదితర నాయకులు పరామర్శించారు. వరంగల్ లో దీక్ష చేస్తున్న చాపర్తి కుమార్ గాడ్గే ను వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

6. ఆరవ రోజు దీక్ష గాంధీ ఆసుపత్రిలో బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కలి సంజయ్ కుమార్ నేత, వరంగల్ జిల్లా గీసుకొండ లోని తన స్వగృహంలో చాపర్తి కుమార్ గాడ్గే ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు...
**-తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైడ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఈరోజు ఐదవ రోజు దీక్ష చేస్తున్న మన బత్తుల సిద్ధేశ్వర్ పటేల్ గారికి మరియు సంజయ్ కుమార్ గారికి ఈరోజు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పూర్తి మద్దతు చేస్తున్నాడని తెలియజేస్తున్నారు బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు**

# కోలాట కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్వర్లు**



**ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
కోలాట కళాకారుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవీంద్రభారతిలో కోలాట కళాకారులకు అందజేసిన ప్రశంసా పత్రాలను మండల కేంద్రంలో శుక్రవారం కళాకారులకు అందజేసి మాట్లాడుతూ కోలాట కళాకారులకు దేవాలయాల్లో కళా ప్రదర్శనకు అవకాశం ఇవ్వాలని, తెలంగాణలోని పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో కోలాట కళాకారులచే ప్రదర్శించేల అవకాశాలు కల్పించాలని, కళాకారులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని కోరారు. కోలాట మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేయాలని, మండలంలోని కళాకారులకు వ్యవసాయ భూమిని,నివాస గృహాలను కట్టించాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న కళాకారులకు 1500 నుండి 3000 వరకు పెన్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కళాకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. దుప్పెలి సరిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరమని, రేణుక,రాజమణి, లక్ష్మి, శ్రావణి, లక్ష్మి,కిష్టమ్మ, రేణుక, రామ నర్సమ్మ, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ చెరువును సందర్శించిన మేయర్



**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,సూరారం 129 డివిజన్ లో కట్ట మైసమ్మ చెరువును శుక్రవారం సందర్శించిన హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ ఈ సందర్భంగా రానున్న వినాయక చవితి నిమర్జనం పనులను త్వరగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి సిబ్బందికి, అధికారులకు తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వచ్చే భక్తుల ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకి మంత్రి పదవి ఇవ్వాలి



**ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శు క్రవారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో అధికారం లేకపోయినా ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రం నెలకొన్న ఆలేరు నియోజక వర్గంలో 50 వేల మెజారిటీ ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బీసీ సామాజిక వర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,సీఎం రేవంత్ రెడ్డి , పెద్దలు మల్లు భట్టి విక్రమార్క , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దయచేసి ఆలోచన చేసి మంత్రి పదవి ఇవ్వాలని తాజా మాజీ 9వ వార్డు మెంబర్ మరియు జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి, సహచర నాయకులు కోరుతున్నామని అన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారునికి ఆర్థిక సాయం



**ప్రజా స్వేచ్ఛ** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు ధనుంజయ్ 6 సంవత్సరాలఎకుమారుడు గత కొన్నిరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకోడానికి ఆర్థిక స్థోమతలేఖ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే హన్మంత రెడ్డి స్పందించి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. అనంతరం మాట్లాడతూ కే.హెచ్.ఆర్ సేవాదళ్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తమవంతు సాయం ఈ (9666685869) ఫోనే పే నెంబర్ ద్వారా అందించగలరని తెలియజేసారు.

# గాజులరామారం లో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని పలు సమస్యలను పరిశీలించడానికి వచ్చిన శుక్రవారం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా మేయర్ ను ఆహ్వానించి రామ్కీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ దగ్గర నడుస్తున్న పనిని, పరికి చెరువును పరిశీలించిన మేయర్ కార్పొరేటర్ జోనల్ కమిషనర్ రాంకీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు వై ఎల్ ప్రసాద్ మేయర్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ రావుల శేషగిరి కి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నగర్ అధ్యక్షులు, సంస్కృతి ఎవెన్యూ అధ్యక్షులు ద్వారకానగర్ అధ్యక్షులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు..

# గేదె అడ్డుగా రావడంతో బైక్ ఢీకొని యువకుడు మృతి



**ప్రజా స్వేచ్ఛ**
గేదె అడ్డుగా రావడంతో యువకుడు మృతి చెందిన ఘటన పినపాక మండలం జానంపేట గ్రామంలో ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జానంపేట గ్రామానికి చెందిన కట్టం సాయి (22) అనే యువకుడు తన బైక్ పై జానంపేట నుండి బైక్ పైన ఇంటికి వెళ్లే క్రమంలో ప్రధాన రహదారిపై గేదె అడ్డుగా రావడంతో బైక్ గేదెను ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయికి తీవ్రగాయాలు కాగా గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. మణుగూరు హాస్పిటల్ కు తరలించే లోపే సాయి మృతి చెందినట్లుగా మణుగూరు 100 పడక ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు.మృతుడు మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య కు డ్రైవర్ గా పని చేశాడు. మృతి పై సూర్య ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు

# కొప్పుల ప్రకాశ్ రెడ్డి-చరితల వివాహానికీ హాజరైన కొప్పుల హరిదీప్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ , ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల జ్యోతి - ఎల్లారెడ్డిల కుమారుడు కొప్పుల ప్రకాశ్ రెడ్డి- చరితల వివాహానికి హాజరై నూతన వధూవరులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఆశీర్వదించారు.

# ఆరోగ్య మిత్రులను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలి




**ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ రాజీవ్ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న తమను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలని ఆరోగ్య మిత్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పదవరోజు ఏరియా హాస్పిటల్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గానీ ఆరోగ్యశ్రీ అధికారుల నుంచి ఎలాంటి తమ సమస్యల పరిష్కారానికి ఎలాంటిహామీ రాకపోవడంతో నిరసనకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు చాలీచాలని వేతనాలతో గత 17 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ హోదా కల్పించి వేతనాన్ని 22,750 కి పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన సెప్టెంబర్ 2,3తేదీల్లో హైదరాబాద్ ట్రస్ట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో చెన్నబోయిన సుజాత, రామగిరి సుధాకర్, చందాల ఇందిరా రాణి, కందుల సాలయ్య ,పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు ,బసిరుద్దిన్ ,జుబేదా, సునీత ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలి



**ప్రజా స్వేచ్ఛ / భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామాభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేసి సహకరించాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం శుక్రవారం కోరారు. భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి నియోజకవర్గ నీటి పారుదల శాఖ పనితీరుపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన పాల్గొని నిధులు కేటాయించి గ్రామంలోని పెండింగ్ పనులను పూర్తి చేయించాలని ఆయన కోరారు.

# జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జర్నలిస్ట్ షానూర్ బాబా




**ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా నూతనంగా జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు, మైనార్టీ సేవా సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. అనంతరం జైన్ పాన్ మహల్ యజమాని అయినా మొహమ్మద్ అహ్మద్ (బబ్బు) కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్, మైనార్టీ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాజా ఫసిఒద్దీన్, జాకీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం

# పెద్ద ఆస్పత్రికి మోక్షం ఎప్పుడు?

**ప్రజా స్వేచ్ఛ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నెలల తరబడి శానిటైజర్ సమస్యతో బిల్డింగ్ నాలుగు వైపులా సానిటరీ పైపులు లీకుతో గోడల నిండా మలమూత్రాల వ్యర్థం కారుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చాలగాట మాడుతున్నారని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మందా సురేష్ లు విమర్శించారు.స్థానిక ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ముందు పి వై ఎల్ (పి వై ఎల్)ప్రగతిశీల యువజన సంఘం, పి ఓ డబ్ల్యు (పి ఓ డబ్ల్యు) ప్రగతిశీల మహిళా సంఘల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఆరోగ్య కేంద్రం అయినా ప్రభుత్వ హాస్పిటల్ మాత శిశు ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ నాలుగు వైపులా శానిటరీ పైపులు బ్లాక్, లీక్ అయి మలమూత్రల వ్యర్థం గోడల నిండా కారుతున్నాయని లేబర్ రూమ్ నుండి మొదలుకొని ఆపరేషన్ థియేటర్, 1వ ఫ్లోర్ 2వ ఫ్లోర్ బాత్రూం లు మొత్తం బ్లాక్ అయి కంపు కొడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,మలమూత్రల వ్యర్థం వాసనా




తట్టుకోలేక మెయిన్ గెట్ మూత వేసారే తప్ప బాగుచేయాలనే ఆలోచన రాలేదు అన్నారు,ఒపీ డాక్టర్ రూమ్ లు,పీడియాట్రిక్ విభాగలాల్లో ఉండే హ్యాండ్ వాష్ సింక్ లు కూడా లీక్ అయి చేతికి కట్లు వేసినట్టు బ్యాండెజ్ వేసారన్నారు, వేలాది మంది ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే ఉన్న రోగాలు పోయి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని టీ హాబ్ లో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు దయాగ్నస్టిక్ ల్యాబ్ లను అశ్రాయించి జేబులో ఉన్న కాస్తా డబ్బులు కాజేసుకొనే పరిస్థితి ఉన్నదని ఒపీ లో డాక్టర్ రాసే మెడిసిన్, పార్మసి లో లేక ప్రైవేట్ మెడికల్స్ కి వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది అని హాస్పిటల్ లో చూపించుకోవడానికి వచ్చే ప్రజలకు తగ్గట్టు వైద్య సిబ్బంది లేక ఒకొక్క సారి ఒపీ కూడా దొరకడం లేదని ప్రభుత్వాలు మారిన,ముగ్గురు మంత్రులు పేదోని పెద్ద ఆసుపత్రి మెరుగుపడటం లేదని వారు ఘాటుగా విమర్శించారు.తక్షణమే హాస్పిటల్ మరియు మాత శిశు ఆరోగ్య కేంద్రం లో నెలకొన్న శానిటరీ,శానిటైజర్ సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని,అన్ని రకాల మందులు సదుపాయం కల్పించాలని, సీజన్, డెంగ్యూ వైరల్, జరాలపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తం అవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి,పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, జిల్లా నాయకులు చందు, నగర కార్యదర్శి రవీందర్,అశోక్, జడ మోహన్ రావు, వెంకటేశ్వర్లు, చందు, వనిత, సింధు, అంజలి,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తాం

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**ప్రజా స్వేచ్ఛ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగరాన్ని ప్రణాళికా బద్ధంగాఅభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నగరంలోని 18వ డివిజన్ లోని సీతారామ నగర్లో రూ.135 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.నిర్మాణ పనులు నాణ్యత తో,నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కలెక్టరేట్ ముందు సిపిఐ ధర్నా కు పిలుపు

**-సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు**




**ప్రజా స్వేచ్ఛ మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఎండి సయ్యద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన ధరలు ప్రజలపై భారం వేస్తున్నాయని, బజారుకుపోయే ప్రజలు డబ్బులు బస్తాల్లో వదిలించుకొని వస్తువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. ఈ క్రమంలో, సిపిఐ జాతీయ పిలుపుని అనుసరించి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 10:30 గంటలకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, మిర్యాలగూడ మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి మిర్యాలగూడ మండల కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్.కె. షమీం, లింగంపల్లి సైదమ్మ, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం చింతమల రాములు, ఏఐటీయూసీ నాయకులు రహీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి కాలువలో ప్రమాదం: ధైర్య సాహసాలతో మహిళను రక్షించిన స్థానికులు

**ప్రజా స్వేచ్ఛ మిర్యాలగూడ ప్రతినిధి**
నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద ఒక మహిళ ప్రమాదవశాత్తు కాలువలో పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వైపు ప్రయాణిస్తున్న ఒక కుటుంబం కాలువ వద్ద సెల్ఫీ దిగుతుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం వివరాలు.ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, భర్త, తమ్ముడు, కూతురుతో కలిసి ఉన్న మహిళ ప్రమాదవశాత్తు కాలువలో పడింది. ఈ సంఘటనతో అక్కడున్న స్థానికులు వెంటనే స్పందించి, తాళ్ల సాయంతో మహిళను ప్రాణాలతో కాపాడారు. సుమారు 40 నిమిషాల పాటు శ్రమించి, చివరకు మహిళను రక్షించడంలో విజయవంతమయ్యారు.

**ధైర్య సాహసాలకు ఉదాహరణ – జక్క బ్రదర్స్:**
ఈ ప్రమాదంలో మహిళను రక్షించడంలో ప్రధాన పాత్ర పోషించిన జక్క నాగయ్య, జక్క నాగరాజు అనే సాహసవంతుల గజలాపురం గ్రామానికి చెందినవారు. వీరు ఈ రక్షణ చర్యలో చూపిన ధైర్యం మరియు సమయస్ఫూర్తి వలన ఒక ప్రాణం నిలిచింది. స్థానికంగా వీరి సాహసం ప్రశంసకు గురైంది.

**గత సంవత్సరంలోని మరొక సంఘటన:**
జక్క బ్రదర్స్ ధైర్యం మరియు సమాజ సేవకి గత





సంవత్సరం కూడా ఒక ఉదాహరణ ఉంది. గజలాపురం గ్రామానికి చెందిన మద్దిరాల వెంకట్ రెడ్డి తన పల్సర్ బైక్ ను కుక్కడం రైల్వేస్టేషన్ వద్ద ఉంచిన సమయంలో, రైలు నుండి దిగిన దొంగలు బైక్ ను దొంగిలించడానికి ప్రయత్నించారు. జక్క బ్రదర్స్ వెంటనే స్పందించి, దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

**సమాజ సేవలో జక్క బ్రదర్స్ పాత్ర:**
జక్క బ్రదర్స్ వారి గ్రామంలో పేదల కోసం కూడా ఎంతో కృషి చేస్తుంటారు. పేదల ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు బలవంతంగా ఆక్రమించే వారి మీద నిరంతరం పోరాటం చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం వీరి కర్తవ్యం. ఈ విధంగా వారు గ్రామంలో ఒక సామాజిక కార్యకర్తలుగా గుర్తింపు పొందారు.

**జై భీమ్**
ఈ సంఘటనలు మరియు జక్క బ్రదర్స్ సాహసాలు వీరికి మరింత గౌరవాన్ని తెచ్చాయి. వేములపల్లి కాలువలో జరిగిన ఈ సంఘటన వారి ధైర్యం మరియు సమాజ సేవకు ఒక ప్రాముఖ్యమైన ఉదాహరణగా నిలుస్తుంది.

## మణుగూరు డిపో ఆధ్వర్యంలో నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**పినపాక/ప్రజా స్వేచ్ఛ**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలోడయల్ యువర్ డిఎం కార్యక్రమం రేపు ( శనివారం) నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె. శ్యామ్ సుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ ప్రకటనలో శనివారం సాయంత్రం 3గంటల నుండి 4 గంటల మధ్యలో మణుగూరు డిపో పరిధిలోని అశ్వాపురం మ్నెండికుంట బయ్యారం కరకగూడెం తదితర ప్రాంతాల ప్రజలు డిపో అభివృద్ధి మరియు వారికి సౌకర్యవంతమైన ప్రయాణాలు తదితర అంశాల సమస్యల పై సలహాలు సూచనలు అందించాలని కోరారు. తమ అమూల్యమైన సలహాలు సూచనలను9959225963, 7382858121 నెంబర్లకు డయల్ చేయాలని తెలిపారు.

## గంజాయి కేసులా నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలి.



**ప్రజా స్వేచ్ఛ న్యూస్ – మహబూబాబాద్**




తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలిస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ లో గంజాయి మరియు మాధకద్రవ్యలు నిర్మూలించేందుకు జిల్లా పరిధిలో పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నార్కోటిక్ డిఎస్పీ సైదులు మరియు నార్కోటిక్ ఇన్స్పెక్టర్ అధికారులకు తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా నార్కోటిక్ డిఎస్పీ సైదులు మాట్లాడుతూ....గంజాయి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు.గంజాయి జోలికి పోవాలంటే నిందితులకు భయం కలగాలి అని అన్నారు.అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు వాడకం పై చాలా కఠినంగా వ్యవహరిస్తుందని డిఎస్పీ అన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడ పోటీలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం పరేడ్ మైదానంలో ట్రైనీ కానిస్టేబుళ్ల రెండు రోజుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలకు ముఖ్యతిధిగా హాజరైన పోలీస్ కమిషనర్ క్రీడాకారుల నుంచి గౌరవ వంద నాన్ని స్వీకరించారు.ఆనంతరం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. గాలిబుడగలను ఎగురవేశారు. వాలీబాల్,క్రికెట్ పోటీలలో క్రీడాకారులతో కలసి పోలీస్ కమిషనర్ పాల్గొని అడారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...డెబ్భై శాతం శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 263 మంది సివిల్ & ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లను అభినందించారు.పోలీస్ శిక్షణలో భాగంగా నిత్యం ఇండోర్,అవుట్ డోర్ శిక్షణలో నిమగ్నమై వున్న సిబ్బందికి మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని,ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడాకారులు టిమ్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రతిభ కనబర్చాలని అన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిటిసీ ప్రిన్సిపల్/ అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏ సి పి రవి,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ అప్పాలనాయుడు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

# 100జీబీ దాకా ఉచిత స్టోరేజీ.. జియో వినియోగదారులకు ముకేశ్ అంబానీ బంపర్ ఆఫర్




జియో వినియోగదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఏఐ క్లౌడ్ వెల్‌కమ్ ఆఫర్‌ను ప్రకటించారు. ఇందులోభాగంగా జియో యూజర్లు 100జీబీదాకా ఉచిత క్లౌడ్ స్టోరేజీని పొందే అవకాశాన్ని కల్పించారు. దీంతో జియో కస్టమర్లు తమ ఫోటోలను, వీడియోలను, డాక్యుమెంట్లను, డిజిటల్ కంటెంట్, ఇతర డాటాను స్వేచ్ఛగా, మరింత భద్రంగా దాచుకునే సౌలభ్యం లభించింది. రాబోయే దీపావళి నుంచి ఈ ఆఫర్ అందుబాటులోకి రానున్నది. దీంతో ఇక చాలా చౌక ధరలకే మార్కెట్‌లో క్లౌడ్ డాటా స్టోరేజీ, డాటా-పవర్డ్ ఏఐ సర్వీసులు అన్నిచోట్ల, అందరికీ దొరుకుతాయని అంబానీ అన్నారు. గురువారం ఇక్కడ జరిగిన కంపెనీ 47వ వార్షిక భాగస్వాముల సమావేశం (ఏజీఎం)లో ఈ మేరకు అన్ని వివరాలందించారు.

మా సంపదనేం దాచట్లేదు

ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఈ స్థాయికి వచ్చామని, దీని వెనుక ఎంతో కష్టం దాగి ఉన్నదని ముకేశ్ అంబానీ తమ సంస్థ ఎదుగుదలను వివరించారు. ఏజీఎంలో ఒకింత ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. రిలయన్స్ కింది స్థాయి నుంచి పైకొచ్చిందన్న ఆయన.. తమకు భారీ మూలాలేమీ లేవని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే మా సంపదను దాచుకోవట్లేదని, మరింత సంపదను సృష్టిస్తూ జాతి గర్వించదగ్గ కంపెనీగా రిలయన్స్‌ను తీర్చిదిద్దినట్టు పేర్కొన్నారు. బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో విస్తరించిన రిలయన్స్.. భారతీయ అత్యంత విలువైన కంపెనీగా నిలిచిన విషయం తెలిసిందే. ఆయిల్ రిఫైనింగ్, ఆయిల్-గ్యాస్ ఉత్పత్తి, పెట్రో కెమికల్స్, టెలికం, రిటైల్, మీడియా ఇలా దాదాపు అన్ని కీలక రంగాల్లో రిలయన్స్ కంపెనీలున్న సంగతీ విదితమే. కాగా, లాభాల కోసమో లేక సంపదను దాచుకోవడానికో తాము వ్యాపార కార్యకలాపాలను చేయడం లేదని ముకేశ్ అంబానీ అన్నారు. జాతి సంపద సృష్టికే పనిచేస్తున్నట్టు తెలిపారు. తర్వాతి తరాలకు రిలయన్స్‌ను గొప్ప సంపదగా అప్పజెప్తామన్నారు. ఉత్పత్తి, సేవల్లో అత్యంత నాణ్యతను పాటిస్తున్నామని, దేశ వినియోగదారుల జీవన ప్రమాణాలను పెంచుతున్నామని వెల్లడించారు.

**-భారత్‌కు ఎనర్జీ సెక్యూరిటీ..**

భారత్‌కు ఎనర్జీ సెక్యూరిటీని కల్పించే బాధ్యతను రిలయన్స్ తీసుకున్నదని ముకేశ్ అంబానీ అన్నారు. ఈ క్రమంలోనే పునరుత్పాదక శక్తిపై దృష్టి సారించామని, సోలార్ పవర్ విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నామని వివరించారు. '2018 జూలైలో 100 బిలియన్ డాలర్ల విలువను రిలయన్స్ చేరుకున్నది. 2022లో 250 బిలియన్ డాలర్లకు చేరింది. 2027 నాటికి ఇది రెట్టింపవుతుందని నేను వాగ్దానం చేస్తున్నాను. భవిష్యత్తులో లాభాలపరంగా, వృద్ధిపరంగా రిలయన్స్ కొత్త శిఖరాలను అధిరోహించగలదు' అని ముకేశ్ చెప్పారు.

**-ప్రపంచంలో జియోనే టాప్**


ప్రపంచంలో ఇప్పుడు అతిపెద్ద మొబైల్ డాటా కంపెనీగా జియోనే ఉందని ముకేశ్ తెలియజేశారు. గడిచిన 8 ఏండ్లలో సంస్థ కస్టమర్లు 49 కోట్లకు పెరిగారని, సగటున నెలకు 30జీబీకిపైగా డాటా వాడుతున్నారని చెప్పా రు. ఇక ప్రపంచంలో అతిపెద్ద డాటా మార్కెట్‌గా భారతే ఉందన్న ఆయన.. ఇందుకు జియోనే కారణమన్నారు.

## వయాకాం-వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీనానికి ఎన్సీఎల్టీ గ్రీన్ సిగ్నల్..!




రిలయన్స్ అనుబంధ వినోద రంగ సంస్థ వయాకాం 18, వాల్ట్ డిస్నీ అనుబంధ స్టార్ ఇండియా సంస్థల విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) ముంబై బెంచ్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ ఒప్పందానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రెండు సంస్థల విలీనంతో ఏర్పాటయ్యే సంస్థ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ కానున్నది.'కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెస్టన్ రీజియన్ రీజనల్ డైరెక్టర్‌తోపాటు అన్ని పక్షాల న్యాయవాదులు, ప్రతినిధుల సమక్షంలో వయాకాం-స్టార్ ఇండియా విలీనంపై అభ్యంతరాలు వెల్లడి కాలేదు. ఏ పక్షం కూడా వ్యతిరేకించలేదు' అని ఎన్సీఎల్టీ ముంబై బెంచ్ తన ఆదేశాల్లో పేర్కొంది. వాల్ట్ డిస్నీ, స్టార్ ఇండియా విలీనం ఆరు నెలల క్రితమే రెండు సంస్థలు ప్రకటించాయి. ఈ ఒప్పందం ప్రకారం విలీన సంస్థలో రిలయన్స్, దాని అనుబంధ సంస్థలకు 63.16 శాతం, మిగతా 36.84 శాతం వాటా వాల్ట్ డిస్నీకి ఉంటుంది. వాల్ట్ డిస్నీ- వయాకాం జాయింట్ వెంచర్ పరిధిలో 120 టీవీ చానెళ్లతోపాటు రెండు స్ట్రీమింగ్ సర్వీసులు నడుస్తాయి. ఈ ఒప్పందం ప్రకారం జాయింట్ వెంచర్ కంపెనీలో రిలయన్స్ రూ.11,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది. వినోద రంగంలో సోనీ, నెట్‌ఫ్లిక్స్ సంస్థలకు రిలయన్స్ వయాకాం-వాల్ట్ డిస్నీ జాయింట్ వెంచర్ కంపెనీ గట్టి పోటీ ఇవ్వనున్నదని భావిస్తున్నారు. ఈ జాయింట్ వెంచర్ కంపెనీ చైర్ పర్సన్‌గా రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ, వైస్ చైర్‌పర్సన్‌గా ఉదయ్ శంకర్ ఉంటారు.

## అమ్మకానికి కాగ్నిజెంట్ ఇండియా హెడ్ క్వార్టర్స్.. కారణమిదేనా..?




యూఎస్ టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ తన చెన్నైలోని ప్రధాన కార్యాలయాన్ని విక్రయిస్తోంది. రెండు దశాబ్దాలుగా ఈ కార్యాలయాన్ని భారత్ హెడ్ క్వార్టర్స్‌గా నిర్వహిస్తున్న కాగ్నిజెంట్.. ఈ స్థలం విక్రయం ద్వారా రూ.750-800 కోట్ల నిధులు పొందనున్నదని తెలుస్తోంది. చెన్నైలోని ఐటీ కారిడార్ వద్ద ఉన్న కాగ్నిజెంట్ ఇండియా ప్రధాన కార్యాలయం.. 15 ఎకరాలలో నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల ఆఫీస్ స్పేస్ కలిగి ఉంటుంది. ఈ భూమి విక్రయానికి ఇంటర్నేషనల్ ప్రాపర్టీ అడ్వైజరీ సంస్థ జేఎల్ఎల్‌ను కాగ్నిజెంట్ నియమించుకున్నది. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరులోగా విక్రయం పూర్తవుతుందని భావిస్తున్నారు. జీఎస్టీ రోడ్డులోని తంబారానికి సమీపాన గల ఎంఈపీఎస్ క్యాంపస్‌లోకి కాగ్నిజెంట్ తన హెడ్ క్వార్టర్స్‌ను మరలించే అవకాశాలు ఉన్నాయి. పొదుపు చర్యల్లో భాగంగా కాగ్నిజెంట్.. చెన్నైలోని మరో రెండు కేంద్రాల్లో గల లీజ్ స్పేస్‌లను వదులుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఎంఈపీజడ్-షోలింగానల్లూర్, సిరుసెరి, ఆర్ఏ పురంలోని సెయింట్ మేరీ రోడ్ ఆఫీసు భవనాలను విక్రయించాలని.. చెన్నైలోని తన కార్యకలాపాలను ఒకే ఆఫీసుకు తరలించాలని కాగ్నిజెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రధాన కార్యాలయం విక్రయానికి చర్యలు చేపట్టిన జేఎల్ఎల్.. స్థానిక డెవలపర్లు భాష్యం గ్రూప్, కాసాగ్రాండ్ సంస్థలతో సంప్రదింపులు జరిపినా ఓ కొలిక్కి రాలేదు. సంప్రదింపులు ప్రాథమిక దశలో ఉన్నాయని జేఎల్ఎల్ వెల్లడించింది. అధికారికంగా దీనిపై స్పందించడానికి కాగ్నిజెంట్ గానీ, జేఎల్ఎల్ గానీ ముందుకు రాలేదు.

# హార్దిక్ పాండ్యాను ప్రేమిస్తున్నాను

**-బాలీవుడ్ నటి ఇషితా రాజ్**



భారత క్రికెట్ జట్టు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన మాజీ భార్య నటాషా స్టాంకోవిచ్‌కు జులైలోనే విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి ముగ్గురు నటీమణులతో హార్దిక్ పేరును ముడిపడుతూ సోషల్ మీడియాలో పలు వినిపిస్తున్నాయి. అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ సమయంలో, అనన్య పాండేతో హార్దిక్ సంబంధం గురించి ఊపందుకున్నాయి. కొన్ని రోజుల క్రితం, నటి జాస్మిన్ వాలియాతో కూడా డేటింగ్ వచ్చాయి. ఈ క్రమంలో బాలీవుడ్ నటి ఇషితా రాజ్ పాండ్యాను తన క్రష్ అంటూ చెప్పుకొచ్చి షాక్ ఇచ్చింది. పాండ్యా అంటే తనకు చాలా ఇష్టమని కూడా తెలిపింది. దీంతో భారత ఆల్ రౌండర్ మరోసారి వెలుగులోకి వచ్చాడు. ఐపీఎల్ 2024 నుంచి హార్దిక్ పాండ్యా నిరంతరం ముఖ్యాంశాలలో ఉన్నాడు. గతంలో రోహిత్ శర్మతో కెప్టెన్సీ వివాదం కారణంగా అతను చాలా రోజుల పాటు లైమ్‌లైట్‌లో ఉన్నాడు. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్‌లో విజయం సాధించి హీరోగా మారాడు. కొన్ని రోజుల తర్వాత విడాకుల వార్తలతో మీడియాలో హల్‌చల్ చేశాడు. ఇదే క్రమంలో అనన్య పాండే, జాస్మిన్ వాలియాతో డేటింగ్ వార్తల మధ్య, బాలీవుడ్ నటి ఇషితా రాజ్ అతనిపై తన ప్రేమను ప్రకటించింది. ఫిల్మీజ్ఞాన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. పాండ్యా అంటే తనకు చాలా ఇష్టం. అతను అద్భుతమైన క్రికెట్ ఆల్ రౌండర్. అతని బ్యాటింగ్ చూడటం చాలా బాగుంటుంది. హార్దిక్‌ను నేను ప్రేమిస్తున్నాను. నిజం చెప్పాలంటే, అతను నా అభిమాన క్రికెటర్లలో ఒకడు' అంటూ చెప్పుకొచ్చింది. హార్దిక్ పాండ్యాపై తన ప్రేమను చాటుకున్న ఇషిత అతని కంటే 4 ఏళ్లు పెద్దది. పాండ్యా వయసు 30 ఏళ్లు కాగా, ఇషిత వయసు 34 ఏళు ్లు. ఆమె ఢిల్లీ నివాసి. గార్గి కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ తర్వాత, ఆమె ఇంగ్లాండ్‌లో బిజినెస్‌పై స్టడీస్ పూర్తి చేసింది. 2011లో ప్యార్ కా పంచ్‌నామా తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది ఇషిత. ఈ ఆమెకు చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తరువాత సోను కే టిటు కి స్వీటీ వంటి ప్రసిద్ధ చిత్రాలలో పనిచేసింది. ఇప్పటి వరకు 9 లు చేసింది.

# మెగా వేలంలో కరుణ్ నాయర్ కు డిమాండ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నుంచి తన కెరీర్‌ను ప్రారంభించిన కరుణ్ నాయర్ ప్రయాణం హెచ్చు తగ్గులతో సాగుతోంది. అయితే, ఈ సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ని విడిచిపెట్టిన తర్వాత, అతను రాజస్థాన్ రాయల్స్‌తో సహా అనేక ఇతర జట్లలో చేరాడు. కానీ, దీనికి విరుద్ధంగా, కరుణ్ లో తనదైన ముద్ర వేయలేకపోయాడు. అతను చివరిసారిగా రాజస్థాన్ రాయల్స్ తరపున 2022లో కనిపించాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఆటగాడు మరోసారి చర్చనీయాంశంగా మారాడు. దీని వెనుక ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ అద్భుత ప్రదర్శన చేశాడు. బెంగళూరులో జరుగుతున్న మహారాజా 20 ట్రోఫీ 2024 లో మైసూర్ వారియర్స్‌కు కెప్టెన్‌గా ఆడుతున్న కరుణ్ నాయర్ ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌లలో 61.25 సగటుతో 490 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని కంటే ముందు ఉన్న ఏకైక ఆటగాడు అభినవ్ మనోహర్ (507 పరుగులు) మాత్రమే. ఇటువంటి పరిస్థితిలో, అతని అద్భుతమైన ప్రదర్శన కారణంగా, కరుణ్ చాలా %ఖ్రూా% ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యమైన మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో ఢిల్లీ క్యాపిటల్స్ చాలా కాలంగా ఇబ్బంది పడుతోంది. ఐపీఎల్ ఆరంభంలో మంచి ప్రదర్శన కనబరిచిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు చివరి మ్యాచ్‌లు ఎప్పుడూ టెన్షన్‌తో కూడుకున్నవే. బ్యాటింగ్ ఆర్డర్‌లో స్థిరమైన మార్పు కూడా దీనికి పెద్ద కారణం. ఇటువంటి పరిస్థితిలో, %ఖ్రూా% 2025లో కరుణ్ నాయర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేస్తే, అతను మిడిల్ ఆర్డర్‌లో జట్టుకు సమతుల్యతను అందించగలడు. 2022 నుంచి వరుసగా రెండు సీజన్‌లకు ప్లేఆఫ్‌లకు చేరుకున్నప్పటికీ, లక్నో సూపర్ జెయింట్స్ మరింత పురోగతి సాధించలేకపోయింది. అయితే, 2024లో జట్టు లీగ్ దశ నుంచే బయటకు వచ్చింది.

కేఎల్ రాహుల్‌తో పాటు, జట్టులో ఖచ్చితంగా ఒక మంచి భారత బ్యాట్స్‌మన్ లేడు. ఇది చాలా సందర్భాలలో బలహీనతగా నిరూపితమైంది. ఇటువంటి పరిస్థితిలో, లక్నో సూపర్ జెయింట్స్ బలహీనమైన మిడిల్ ఆర్డర్‌ను బలోపేతం చేయడానికి మంచి ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్ మంచి ఎంపిక కావచ్చు.

స్పోర్ట్స్

## పారిస్ పారాలింపిక్స్‌లో చరిత్ర సృష్టించిన ప్రీతీ పాల్

### 100 మీటర్ల రేసులో కాంస్య పతకం




పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. అథ్లెట్ ప్రీతి పాల్ అద్భుత ప్రదర్శన చేసి పతకం సాధించింది. 100 మీటర్ల టీ35 విభాగంలో ప్రీతి దేశానికి కాంస్య పతకం అందించింది. ట్రాక్ ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణి ప్రీతి. ఈ పోటీలో ప్రీతి తన వ్యక్తిగత రికార్డును తానే బీట్ చేసింది. ఈ రేసును 14.21 సెకన్లలో పూర్తి చేసిన ప్రీతి కాంస్యం గెలుచుకుని పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతకాన్ని అందించింది. రెండో రోజు ఆటలో భారత్ మూడు పతకాలు సాధించింది. షూటర్ అవనీ లేఖరా దేశానికి తొలి స్వర్ణం అందించగా, మోనా అగర్వాల్ కాంస్య పతకాన్ని సాధించారు. ఇప్పుడు ప్రీతి కూడా కాంస్య పతకం సాధించింది. ఈ ఏడాది ప్రీతీ పాల్ మంచి ఫామ్ లో ఉంది. ఆరో ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించింది . దీని తరువాత మే 2024లో ప్రీతి జపాన్‌లోని కోబ్‌లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది . 35 200 మీటర్ల ఈవెంట్‌లో ఈ పతకాన్ని గెలుచుకుంది . ఈ కాంస్య పతకంతో పాటు, ఆమె పారిస్ పారాలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. ఇప్పుడు ప్రీతి మన దేశానికి మొదటి ట్రాక్ అండ్ ఫీల్డ్ పతకాన్ని అందించింది. ప్రీతి పాల్ మీరట్‌లో జన్మించింది. చిన్నతనం నుండి సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతోంది. మీరట్‌లో మంచి చికిత్స అందలేదు . అయినప్పటికీ జీవితం మీద ఆశను కోల్పోకుండా తనదైన శైలిలో జీవిస్తోంది. క్రీడా ప్రపంచంలో తన పేరును లిఖించుకుంది. సిమ్రాన్ శర్మ కోచ్‌గా ఉన్న కోచ్ గజేంద్ర సింగ్ వద్ద ప్రీతి ఢిల్లీలో శిక్షణ పొందింది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492